సైంటన్స్ నృత్య పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాజాం: విశాఖపట్టణంలోని ఉమెన్స్ సైంటన్స్ కాలేజీలో నిర్వహించిన సైంటన్స్ పాఠశాలల సంయుక్త సాంస్కృతిక నృత్య ప్రదర్శన పోటీల్లో రాజాం వరలక్ష్మి సెంటెన్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 12 సైంటన్స్ పాఠశాలలకు చెందిన సుమారు 170 మంది చిన్నారులు పాల్గొన్న ఈ పోటీలో రాజాం విద్యార్థులు అందరినీ ఆకట్టుకుంటూ మొదటి బహుమతిని సాధించారు. విజేత విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జూలియట్ అభినందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో అవార్డులు సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు. ఈ విజయానికి తోడ్పడ్డ ఉపాధ్యాయులు ప్రశాంతి, స్వప్న, శారద, వెంకటరోజ, సంతోషిణి, డ్యాన్స్ మాస్టర్ తారక రామారావును ప్రత్యేకంగా అభినందించారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఆందోళన వద్దు

గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సతో నయమవుతుంది

జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అనవసరమైన ఆందోళన లేకుండా పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులకు, ప్రజలకు సూచించారు. స్క్రబ్ టైఫస్‌పై సమగ్ర సమాచారం అందించిన కలెక్టర్ ప్రజలకు జాగ్రత్తలు, లక్షణాలు, చికిత్స గురించి తెలియజేశారు. మైట్స్ అనే చిన్న పురుగులు కరిచినప్పుడు వచ్చే జ్వర వ్యాధినే స్క్రబ్ టైఫస్ అంటారని, ఈ వ్యాధిని సమయానికి గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. సాధారణ లక్షణాలైన అకస్మాత్తుగా వచ్చే అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు, అలసట, కళ్లు ఎర్రబడ్డట్టు కనిపించడం, దగ్గు, శ్వాసలో స్వల్ప ఇబ్బందివాంతులు, పొట్టలో అసౌకర్యం అనిపిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలని సూచించారు. కాటు వచ్చిన చోట చిన్న నల్ల మచ్చ లేదా గాయం లాంటి బొట్టు కనిపించడం జరుగుతుందని, ఇది దుస్తుల కింద ఉండే భాగాల్లో ఎక్కువగా కనిపిస్తుందని, సాధారణంగా నొప్పి ఉండదని తెలిపారు. శరీరంపై ఎర్రబడ్డ దద్దుర్లు, లింఫ్ నోడ్స్ వాపుఆహారం తినాలనిపించకపోవడం లాంటివి కూడా ఉంటాయని తెలిపారు. తగ్గని అధిక జ్వరం, శ్వాసలో ఇబ్బంది, మతిమరుపు, గందరగోళం, మూత్రం తగ్గడంలాంటివి సంభవిస్తే వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి పరీక్ష చేయించుకుని అక్కడ అందించే ఉచిత మందులతో పూర్తిగా నయమవుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. గుర్తించిన వెంటనే వైద్యసేవలు పొందితే స్క్రబ్ టైఫస్ పూర్తిగా నయం అవుతుందని, ఈ వ్యాధి భయపడాల్సినది కాదని, జాగ్రత్తలు పాటించడం, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం అని కలెక్టర్ సూచించారు. అలాగే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్యసిబ్బంది గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, అనుమానాస్పద లక్షణాలు ఉన్న వారిని వెంటనే పీహెచ్ సి, సి హెచ్ సి కి తరలించి చికిత్స అందించాలని ఆదేశించారు.

60 వేల సంతకాలతో 10న భారీ ర్యాలీ

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ నేపథ్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా గజపతినగరం నియోజకవర్గం నుండి 60 వేల సంతకాలు సేకరించామని తెలిపారు. ఈ సంతకాల కాపీలను ఈనెల 10వ తేదీన నియోజకవర్గం పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా జెండా ఊపి వైయస్ రాజశేఖర్ రెడ్డి, అంబేద్కర్ విగ్రహాలకు చూపి ప్రజల సమక్షంలో జగన్మోహన్ రెడ్డికి పంపుతామని అలాగే 13న పార్టీ కార్యకర్తల తో విజయవాడ పంపే కార్యక్రమం చేపడతామని అలాగే 17న ప్రజల తాలూకా ఆశయాలకు అనుగుణంగా గవర్నర్ కు పంపుతామన్నారు. ఈ నిర్ణయం తప్పయితే మా నాయకులు చేసినవి తప్పు అని పిస్తే చంద్రబాబు ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటారని ఆశిస్తున్నాం అన్నారు. మొన్న జరిగిన స్కూల్ పేరెంట్స్ మీటింగ్లలో విద్యాభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి నాడు నేడు లో స్కూళ్లకు అభివృద్ధి చేసిన ఘనత ఆయనని అలాగే నాడు నేడు లో మిగిలి ఉన్న పనులు కూటమి ప్రభుత్వం ఏమి నెరవేర్చలేదని అన్నారు. సూపర్ సిక్స్ అన్నారు ఏ ఒక్కటి ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. అలాగే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇస్తామని ఇవ్వలేదని అన్నారు. గ్యాస్ సిలిండర్లు ఒకటి ఇచ్చి చెయ్యి దులుపుకున్నారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రబాబు మంత్రి లోకేష్ లు కు మాత్రమే లబ్ధి పొందారు తప్ప మరి ఎవరికి ఏమీ లేదని, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అర్థమవుతుందని అన్నారు. వైయస్సార్ శ్రేణులు అందరూ ఈ నెల 10న జరగబోవు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట రావు, పార్టీ నాయకులు కరణం ఆదినారాయణ, మండల సురేష్, కె. పైడుపునాయుడు, జి. సత్య అప్పలనాయుడు, బి. జగదీష్, కనకల పైడన్న తదితరులు పాల్గొన్నారు.

నేటికీ కొనసాగుతున్న పీసపాటి వారి సంప్రదాయం

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం చింతాడ, రాముడువలస గ్రామాల్లో ప్రతీ సంవత్సరం జరిగే అమ్మవారి పండుగలో రాముడువలస గ్రామంలో ప్రోగ్రాం ప్రదర్శన రాత్రికి కలియుగ కృష్ణుడు స్వర్గీయ పీసపాటి నరసింహ మూర్తి ఇంటి నుంచి వేషగాడికి చీర పసుపు, కుంకుమ, చీర, రవిక ఇస్తారు. వారు పంపిన చీర, రవిక రాముడువలసలో మంగళవారం రాత్రి జరిగే ప్రదర్శనలో వేషగాడు (సత్యభామ పాత్రధారి) కట్టుకొని అమ్మవారి ముందు భాగవతం ప్రదర్శించాలి...అదే ఆనవాయితీ నేటికీ కొనసాగిస్తూ వస్తున్నారు. పీసపాటి కుమార్తె కన్నెపల్లి కామేశ్వరమ్మ , పీసపాటి అల్లుడు ఆనంద బాబు (కామేశ్వరమ్మ భర్త) కలిసి ఈరోజు ఉదయం వేషగాడు డాక్టర్ బొంతలకోటి శంకర రావు భాగవతార్ కు పసుపు, కుంకుమ, చీర, రవిక అందజేశారు. ఈ సంప్రదాయాలను కొనసాగిస్తూ, మా కళను ఆదరిస్తున్న పీసపాటి కుటుంబ సభ్యులకు, కన్నెపల్లి వారి కుటుంబ సభ్యులకు. తూర్పు భాగవతం కళాకారుడు బొంతలకోటి శంకర రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నిమిషాలలో నిగ్గు తేల్చిన పోలీసులు

ఎస్ఐ ని అభినందించిన ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-పూసపాటిరేగ: గాజువాక డ్రైవర్స్ కాలనీకి చెందిన విజయలక్ష్మి విశాఖపట్నం కాంప్లెక్స్ నుంచి శ్రీకాకుళం వెళ్తూ ఆర్.టి.సి బస్సులో ఎక్కిన సమయంలో తాను ధరించిన చైన్ పడిపోయిందని 112కి ఫోన్‌చేసి సమాచారమిచ్చింది. పూసపాటిరేగ ఎస్ఐ దుర్గాపసాద్ సిబ్బందితో కలిసి వెంటనే స్పందించారు. హెచ్.సి రాంనివాస్, పి.సి నర్సింగరావు, పి.సి నరేష్, డబ్ల్యూ. పి.సి రామలక్ష్మి ఫిర్యాదుదారు ఎక్కిన అదే బస్సులో పాసెంజర్లను విచారించి సుమారు తులం 1/2 బరువున్న బంగారు చైన్‌ను స్వల్పకాలంలోనే వెతికి గుర్తించారు. దీనికి బస్సు డ్రైవర్ రంపన ప్రసాద్, కండక్టర్ చోళ ప్రదీప్ సహకారం అందించారు. తన ఆభరణాన్ని తిరిగి పొందడంలో సహాయపడ్డ అందరికీ విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపింది. 112 కాల్ అందిన ఐదు నిమిషాల్లోనే ఘటనాస్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించినందుకు సి. ఐ. జి .రామకృష్ణ సిబ్బందిని అభినందించారు.

సెల్‌షాపులో చోరీ

విశాలాంధ్ర-రాజాం: రాజాం తిరుమల కాంప్లెక్స్‌లో ఉన్న ఎస్.ఆర్. సెల్‌పాయింట్, జానీ సెల్ పాయింట్ పేరుతో నడుస్తున్న రెండు మొబైల్ షాపుల లోనికి శనివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ప్రవేశించినట్టు వెలుగులోకి వచ్చింది. సాధారణంగా రాత్రి 9 గంటలకు షాపులు మూసివేసి ఇంటికి వెళ్తారు. అయితే ఆదివారం ఉదయం సుమారు 7 గంటలకు షాపులో పనిచేసే రమేష్ షాపులను పరిశీలించగా తాళాలు విరిగిపోయి, లోపల సామాన్లు అస్తవ్యస్తంగా ఉన్నట్లు గమనించి వెంటనే యజమాని వెంకటరమణకు సమాచారం ఇచ్చాడు. వెంటనే అక్కడకు చేరుకున్న వెంకటరమణ తనిఖీ చేయగా ఎస్.ఆర్. సెల్ పాయింట్ నుండి రమేష్‌కు చెందిన పావు తులం బరువున్న లక్ష్మీదేవి బంగారు ఉంగరం, అర తులం బరువున్న వెంకటేశ్వరస్వామి బంగారు ఉంగరం కౌంటర్లో ఉన్న రూ.15,000 నగదు, జానీ సెల్ పాయింట్ నుండి కౌంటర్లో ఉన్న రూ.10,000 నగదు, ఇలా మొత్తం సుమారు రూ.25,000 విలువైన నగదు మరియు రెండు బంగారు ఉంగరాలు అపహరించినట్లు తెలిసింది. ఫిర్యాదు మేరకు రాజాం పట్టణ ఇన్స్పెక్టర్ కె. అశోక్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, నిందితుల కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. దొంగతనం జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల ఫుటేజ్‌ను సేకరించి విచారణ సాగిస్తున్నారు. స్థానిక వ్యాపారులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాత్రి పహారా బలోపేతం చేయాలని కోరుతున్నారు.

బంగారు ఆభరణాలు చోరీ కేసులో ఇరువురు నిందితుల అరెస్టు

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం, పిరిడి గ్రామంలో నవంబర్ 5 న శాంకరి మాత ధ్యాన మందిరంలో పుస్తెలతాడు, శతమానములు గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ సతీష్ కుమార్ ప్రత్యేక దర్యాప్తులో భాగముగా ఆదివారం పట్టణ సీఐ సతీష్ కుమార్ కు రాబడిన సమాచారం మేరకు, ఈ కేసులో నిందితులు సీతానగరం మండలం (మన్యం జిల్లా) కి చెందిన పోల భాస్కరరావు, శ్రీకాకుళం జిల్లా హేర మండలమునకు చెందిన నవర సూర్యం నిందితులను పట్టణ ఎస్సై ఆర్ రమేష్ అరెస్టు చేసి, వారి వద్ద నుండి దొంగిలించిన సొత్తును రికవరీ చేసి, రిమాండు కి తరలించినట్లు విలేకరులకు తెలిపారు. స్థానిక అడిషనల్ జూనియర్ ఫీల్ జడ్జి కోర్టు వారు 14 రోజుల రిమాండ్ విధించినారు. అదేవిధంగా వీరిరువు సీతానగరం మండలం, లచ్చయ్యపేట గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కూడా దొంగతనము చేసి బంగారము మరియు వెండి వస్తువులు దొంగిలించినట్లుగా నేరాన్ని అంగీకరించినట్లు విలేకరులకు తెలిపారు. దొంగతనం చేసిన మరియు దొంగ వస్తువులు కొనుగోలు చేసిన వ్యక్తులు కూడా నేరస్తులని . జిల్లాల్లో పలు దొంగతనం కేసుల్లో నేరస్తులుగా ఉన్న వీరిని అరెస్టు చేసిన సతీష్ కుమార్ ని ఎస్ఐ రమేష్ లను మరియు సిబ్బందిని స్థానిక డీఎస్పీ భవ్య రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

రహదారి భద్రత నియమాలను తప్పక పాటించాలి

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పించి, భద్రత చర్యలు చేపట్టాలని, ప్రజలకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా భద్రత చర్యలను చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా వాహనదారులకు రహదారి భద్రతపట్ల అవగాహనకల్పించాలన్నారు. వాహనదారులు వాహనం యొక్క అన్ని డాకుమెంట్స్ కలిగి ఉండాలి, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను, ప్రమాదా లు జరిగినప్పటికీ స్వల్ప గాయాలతో ఎలా ప్రాణాలతో భయటపడవచ్చునో ద్విచక్ర వాహనదారులకు వివరించాలన్నారు. ప్రతీ రోజూ విజిబుల్ పోలీసింగును నిర్వహించాలని, వాహన తనిఖీలు చేపట్టి, ప్రజలకు, వాహనదారులకు రహదారి భదత, మోటారు వాహన చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా విస్తృతంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు, కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపించే విధంగా చర్యలు చేపట్టాని అధికారులకు ఆదేశాలు జారిచేశారు. అంతేకాకుండా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులు నమోదు చేయాలన్నారు. రహదారి ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్కు ఇరువైపుల కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయడం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్టాపర్లు, డ్రమ్ములు ఏర్పాటు చేసి, రాత్రి సమయాల్లో వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అతికించాలన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలుపై ఇతర లైన్ డిపార్టుమెంట్స సహకారంతో నివేదిక తయారు చేసి తన కార్యాలయంకు పంపితే, వాటిని కలెక్టరు గారి దృష్టికి తీసుకొని వెళ్ళి, రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన ఎన్ఫోర్సుమెంటు వర్కులో భాగంగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు హెల్మెట్ ధరించని ద్విచక్రవాహనదారులపై 19,077 కేసులు, సెల్ ఫోను వినియోగిస్తూ వాహనాలను నడిపే వారిపై 2370 కేసులు, మైనర్లు వాహనాలను నడిపిన కారణంగా వాహన యజమానులపై 1020 కేసులు, డ్రంకన్ డ్రైవ్ చేసి పట్టుబడిన వారిపై 5510 కేసులు, గడిచిన 20 రోజులలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 45 మందికి జైలు శిక్ష కూడా పడిందన్నారు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 17,246 కేసులు నమోదు చేసామని తెలిపారు.

సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు రిక్షా కార్మికులకు వితరణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణ పరిధిలోని రెడ్డి పేట సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు సుమారు 9 మంది తాము దాచుకున్న డబ్బులతో రిక్షా కార్మికులకు 22 మందికి తువ్వాళ్ళు ,దుప్పట్లు, కొనుగోలు చేసి ఆదివారం నాడు పంపిణీ చేశారు. బాల వికాస్ గురువు భవాని వారి సారాధ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి సమితి కన్వీనర్ ఏ వి.రవిప్రసాద్, సమితి సమన్వయకర్తలు శ్రీధరమూర్తి, దిలీప్, భవాని సీనియర్ సభ్యులు సీతరాజు,యూత్ సభ్యుడు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ నిర్వహించిన ఫెల్ట్

విశాలాంధ్ర-రాజాం: ఇంగ్లీష్ ఫోరం ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ (ఫెల్ట్) ఆధ్వర్యంలో రాజాం నియోజకవర్గ పరిధిలో పదవ తరగతి విద్యార్థుల కోసం ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. గవర్నమెంట్ హై స్కూల్ రాజాం, జడ్పీహెచ్ఎస్ రేగిడి, జడ్పీహెచ్ఎస్ సంతకవిటి, జడ్పీహెచ్ఎస్ అరసాడ, జడ్పీహెచ్ఎస్ వంగర మొదలైన మొత్తం అయిదు పరీక్షా కేంద్రాలలో ఈ ప్రాథమిక పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి ఫెల్ట్ అధ్యక్షులు బి.వి. అచ్యుతరావు, సెక్రటరీ ఆర్. వి.జె. నాయుడు, ట్రెజరర్ పాలవలస శ్రీనివాసరావు వివరించారు. ప్రాథమిక పరీక్షలో ప్రతి మండలం నుండి మొదటి, రెండవ స్థానాలను ఎంపిక చేస్తూ, మండలాల నుంచి వచ్చిన మొదటి అయిదుగురిని నియోజకవర్గ స్థాయిలో జరిగే ఫైనల్ టెస్ట్‌కి ఎంపిక చేస్తామని తెలిపారు. ఫైనల్ టెస్ట్‌లో 20 మంది విద్యార్థులను పోటీకి ఉంచి, నియోజకవర్గ స్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులకు ముగ్గురిని ఎంపిక చేసి విజేతలుగా ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఇంగ్లిష్ ఉపాధ్యాయులు శ్రీమతి అచ్యుత కుమారి, శ్రీమతి సూర్యకుమారి, శ్రీమతి ఉష, పాండ్రంకి వీరన్నాయుడు సేవలందించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



విశాలాంధ్ర-డెంకాడ: మండల కేంద్రంలోని డెంకాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదివారం సీఐ రామకృష్ణఆదేశాల మేరకు డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా మందస్తు చర్యల్లో భాగంగా రోడ్డుకి ఇరువైపులా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు ప్రయాణికులు ప్రయాణిస్తున్నప్పుడు కొంతమేరకు ఈ బోర్డులు ఉపయోగపడతాయని అతివేగం ప్రమాదకరమని తెలిపారఈ హెచ్చరిక బోర్డుల వల్ల ప్రయాణికులు జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేరతారని తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణఎస్సై సన్యాసినాయుడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు. మండలాల్లోనూ పిజిఆర్ఎస్ మండలాలు మున్సిపాలిటీల్లో కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందనీ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

అర్జీదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

అక్రమంగా మత్స్య సంపదను దోచుకుంటున్నఅక్రమ వేటదారులు

విశాలాంధ్ర-వంగర :మడ్డువలస రిజర్వాయర్ లో అక్రమచేపలవేటలుఎదెచ్చుగాజరుగుతున్నది.ముఖ్యంగాఈ మండలం నకు సంబంధించిన కొట్టిశ సీతారామ ఫిషరీస్ సొసైటీ సభ్యులు కాక పోయినప్పటికీఎక్కడ నుంచోవచ్చిన వారు మండల కేంద్రంవంగర తదితర కొన్ని రేవుల్లో నిత్యం పిల్లలతో సహా మత్స్య సంపదను దోచుకొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు పూర్తిగాపట్టించుకోక పోవటంతోడ్యాం లో అక్రమ చేపల వేటలదందాజరుగుతుంది. ఎవ్వరూపట్టించుకోక పోవటంవల్లవంగరలో అక్రమ చేపల వేట దందా జోరుగాసాగుతుంది. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న పడుగుల రేవు వద్ద అక్రమ చేపల వేట దందా యథేచ్ఛగా జరుగుతున్నది. చేపల వేట నిషేధం ఉన్నప్పటికీ సొసైటీలో సభ్యత్వం లేని వారు కూడా చేపలు పడుతున్నారు. ఇక్కడ పట్టిన చేప పిల్లలను ఒడిస్సా లోని పలు ప్రాంతాలకు తరలించి విక్రయిస్తూ మత్స్య సంపదను దోచుకెళ్తున్నారు. వైజాగ్ ప్రాంతం నుంచి కొందరు వ్యక్తులు చేపపిల్లలను సైతం వదలకుండా వేటాడుతున్నారు. స్థానిక మత్స్యకారులు అభ్యంతరం వ్యక్తం చేసినా, ఈ చేపల డ్యాం కి గత లీజు బకాయిలు 1431,1432,1433,1434,1435 ఫసలీలకు సంబంధించి సుమారుగా రూ.70 లక్షల వరకూ ప్రభుత్వానికి చెల్లించక పోయినప్పటికీ, చేపల వేట నిషేధం ఉన్నప్పటికీ, ఇక్కడ కొట్టిశ సీతారామ ఫిషరీస్ సొసైటీ సభ్యులు వేట చేయటానికి వెనుకడుగు వేసినప్పటికీ ఎక్కడనుంచో వచ్చిన వీరికి కనీసంసభ్యత్వంకానీఏమియులేకపోయినప్పటికీజి భయపడకుండా తమ వేటను మూడు పూలు, ఆరు కాయలుగా సాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక మత్స్యకారులు కోరుతున్నారు. ఈ విషయాన్ని అసిటెంట్ ఫిషరీస్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు ద ృష్టికి తీసు కెళ్లగా ఈ అక్రమం వేట సాగిస్తున్న వ్యక్తులకు గత ఏడాదివ్యక్తులకు గత ఏడాదిస్వయంగా తాను వెళ్లి చెప్పడం జరిగిందని అయినప్పటికీ వారి తీరు మారకపోవడం వారిదౌర్జ్యానికి నిదర్శనమని ఆయన మండిపడుతూ, ప్రస్తుతం కొత్త సొసైటీఅధ్యక్ష కార్యవర్గం ఏర్పాటుఅయిందని, సొసైటీ అధ్యక్షులు ఈ అక్రమ చేపల వేట పై తనకు ఫిర్యాదు చేస్తే, సొసైటీ అధ్యక్షకార్యవర్గం, తాను కలిసి అక్రమ చేపల వేట దందా చేస్తున్న వారిపైపోలీస్, రెవెన్యూ శాఖ అధికారులతో కలసి దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని సిహెచ్ వి వి ప్రసాదరావు స్పష్టంగా వెల్లడించారు.

73

జగన్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం ప్రజల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలి

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : టిడిపి కార్యాలయం (అశోక్ బంగ్లా)లో రాష్ట్ర, జాతీయ రాజకీయ పరిణామాలపై విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పత్రికా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ విదేశీ సంబంధాలు బలోపేతం చేస్తూ వాణిజ్య ఒప్పందాలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తుండగా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమలు, పెట్టుబడుల రంగంలో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చి ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధికి క ృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మాత్రం పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించాల్సింది పోయి, తిరుమల పరకామణి దొంగతనం వంటి అంశాన్ని 'చిన్నది'గా వ్యాఖ్యానించడం అసంబద్ధమని విమర్శించారు. బాబాయి హత్యకూ 'చిన్న కేసు' అనే వ్యక్తికి చోరీలు కూడా అలానే కనిపించడం అంత ఆశ్చర్యకరం కాదని, కానీ ఆలయ పవిత్రతను దెబ్బతీయడమేనని అభిప్రాయపడ్డారు. బెంగళూరు ప్యాలెస్ నుండి కాకుండా ప్రజల మధ్యకు వచ్చి, అసెంబ్లీలో రాష్ట్ర సమస్యలపై మాట్లాడాలని సూచించిన ఎంపీ అప్పలనాయుడు, మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నవారు శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేయకూడదని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండి జగన్ రెడ్డి టీంకు తగిన బుద్ధి చెప్పే తీర్పు ఇవ్వాలని పత్రికా వేదికగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంటా రవి, ప్రధాన కార్యదర్శి కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్ ఎం ఎంఎస్ పరీక్షలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ ఎం ఎంఎస్) పరీక్షను ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లాలో గల 3 రెవిన్యూ డివిజన్ లలో మొత్తం 19 పరీక్షా కేంద్రాలలో ఉదయం 10:00 గంటల నుండి మద్యాహ్నం 1:00 గం. వరకు జరిగింది. ఈ పరీక్షకు 4094 విద్యార్ధులకు గాను 4009 మంది (97.92%) హాజరయ్యారు. 85 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి యు మాణిక్యం నాయుడు. విజయనగరం, అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గవర్నమెంట్ ఎకామినేషన్స్. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలుపరీక్ష కేంద్రాలను సందర్శించారు

పేదలకు నూతన దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం పాత బొబ్బిలి వద్దవున్న దయగల గోడ సేవా కార్యక్రమాలు ప్రవాస ఆంధ్రులను కూడా ఆకట్టుకోవడం అత్యంత సూర్తిదాయక ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. ఆదివారం దయగల గోడ విజయ మోహన్ , నేను సైతం స్వఛరేద చైర్మన్ బొంగు గౌరీ సంతోష్ కుమార్ సభ్యులు శ్రీ అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో బెంగళూరు కు చెందిన గురుస్వామి సర్గీయ మంగళం కృష్ణ న్ విశ్వనాథ్ కుటుంబసభ్యులు ప్రత్యేకంగా పంపించిన కొత్త బట్టలను గిరిజన ప్రాంతాల్లో పంపిణీ చేసేందుకు ప్రత్యేక కార్యక్రమ ఏర్పాటు చేసారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ..ప్రతీ ఏడాది విశ్వనాథ్ కుటుంబ సభ్యులు సుమారు 20 వేల రూపాయలు ఖరీదు చేసే నూతన వస్త్రాలను దయగల గోడ ద్వారా అందించడం గొప్ప విషయమని తెలిపారు. గత ఐదేళ్లుగా నిరుపేదలకు వస్త్రాలు, ఇంటి సామగ్రి, , వంట పాత్రలు అందివ్వడం అభినందనీయమని అన్నారు... ఈ కార్యక్రమంలో సభ్యులు ఏం. రామకృష్ణ ఎస్. వి. రమణ మూర్తి, ఆర్ కిరణ్. కృష్ణ కే.కృష్ణదాస్, జి. మహేష్, ఎం. భవాని, ఏ .నాగ భూషణం, అయ్యప్ప భక్తులు,పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర -మెరకముడిదాం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గరారే నకు 1992-93 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు సుమారు 25,000 రూపాయిలు విలువచేసే 10 ఫాన్స్, 40 ట్యూబ్ లైట్స్, 5 ఫ్లడ్ లైట్స్ వారు చదువుకున్న పాఠశాల కు వితరణ చేశారు. ముందుగా పాఠశాలకు వాగ్దానం చేసిన విదంగా పూర్వపు విద్యార్థులు అందరూ కలసి పాఠశాల ను సందర్శించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమా టీచర్ హేమలత టీచర్ కు ఫాన్స్ లైట్స్ అందజేయడం జరిగింది. పాఠశాల పూర్వ విద్యార్థులు టీవీ వి ఎల్ నరసింహం, స్వామి నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ 100 రోజులు ప్రణాళిక బద్ధంగా చదివి 10 వ తరగతి లో మంచి మార్కులు తెచ్చుకోవాలని 10 తరగతి విద్యార్థులందరికి ముఖ్యమైన దశ అని అందరూ కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు.సూచించారు. ఈ సందరరేగా పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సూర్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమం లో పూర్వపు విద్యార్థులు పి. స్వామి నాయుడు, టి. వి. వి ఎల్. నరసింహం, సావు. శంకరరావు, పల్లి. సత్యనారాయణ, చెల్లూరి శ్రీను, మురళి కృష్ణ జమ్ము. శ్రీను రెడ్డి. సత్యనారాయణ 1992-93 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర- గజపతినగరం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

పిలుపుమేరకు కోటి సంతకాల కార్యక్రమం మండలంలోని పురిటి పెంట గ్రామం ఎస్సీ కాలనీలో జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కరణం ఆదినారాయణ నాయకత్వన వందలాది మంది కార్యకర్తలు సంతకాలు చేశారు. ఈ సందర్బంగా ప్రజలతో ఆదినారాయణ మాట్లాడుతూ పేదవాడికి ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో చేపట్టిన మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, ఈరోజు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను ఉన్నత వర్గాలకు ధారా దత్తం చేసి పేదలకు అన్యాయం చేశారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, మాజీ ఎంపీటీసీ గొర్రె సత్యం అప్పలనాయుడు, నాయకులు మంత్రి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక గస్తీలు

ఎస్ఐ ఎల్.దామోదర్ రావు

విశాలాంధ్ర -చీపురుపల్లి: రహదారి ప్రమాదాల నివారణకు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక గస్తీలను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తున్నామని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని గరివిడి, లావేరు, రాజాము పోవు ప్రధాన మార్గాలలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ప్రత్యేకించి ద్విచక్ర వాహనాలను మైనర్లకు ఇవ్వడం వలన ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నివారణ కొరకు ప్రత్యేక చర్యలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టమన్నారు. హెల్మెట్లు లేకపోవడం వలన ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు, వాహనానికి సంబంధించిన రికార్డులు లేని పక్షములో అపరాధ రుసుములు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా ఆటోలు ఓవర్ లోడ్ కారణంగా జరిగే ప్రమాదాలు పట్ల ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడిపిన ఆటోలు పైన కేసులు నమోదు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా అనుమానస్పద వ్యక్తుల నుండి వేలిముద్రలు స్వీకరించి అనుమానం కలిగిన వారిని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించి వారి పైన ఎటువంటి పాత కేసులు లేకపోతే విడిచి పెడుతున్నామన్నారు. పెరుగుతున్న నేరాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపట్టమన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎక్కడైనా సంచరిస్తే స్థానికులు పోలీసులకు సహకరించి సమాచారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భయాన్ని జయించి ధైర్యంగా ముందుకు సాగండి

సైకాలజిస్ట్ గోటెటి హిమబిందు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: ఇటీవల జరిగిన ఆకస్మిక, అవాంచిత ఆత్మహత్య ఘటనతో మానసికగా భయానికి, ఆందోళనకు గురైన బిసి వెల్ఫేర్ బాలికల హాస్టల్ విద్యార్థినులకు మానసిక ధైర్యం స్థైర్యం ఆత్మవిశ్వాసం నింపా లనే ఉద్దేశ్యంతో ప్రముఖ సైకాలజిస్ట్ , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ గోటెటి హిమబిందు హాస్టల్ను సందర్శించి సూర్తిదాయకమైన కౌన్సిలింగ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్పతిక్ లిసనింగ్, ట్రామా-ఇనార్మ్డ్ కౌన్సిలింగ్, కాగ్నిటివ్ రీఅష్యూరెన్స్, ఎమోషనల్ రెగ్యులేషన్ టెక్నిక్స్ ద్వారా విద్యార్థినుల్లోని భయం, నెగటివ్ థాట్స్, మానసిక అస్థిరత తగ్గేందుకు మార్గనిర్దేశం చేశారు. వారి భావోద్వేగాలను దాచకుండా ఓపెన్ గా మాట్లాడటం, సపోర్ట్ తీసుకోవడం, సమస్యలను పాజిటివ్ గా ఎదుర్కోవడం ఎంత ముఖ్యమో ఉదాహరణలు తో వివరించారు. జరిగిన ఘటన దురదృష్టకర మనీ ముందుగా తమ లాంటి మనో వైజ్ఞాని కుల సహాయం తీసుకుంటే నష్టాన్ని నివారించేందుకు సహాయ పడగలవని, విద్యార్థినులు ఇలాంటి సంఘటనలు తమ భవిష్యత్తు, విద్య మీద ప్రభావం చూపకుండా ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంచుకోవాలని, హాస్టల్ విడిచి వెళ్లకుండా సేఫ్టీ, సపోర్టివ్ ఎన్విరాన్మెంట్ లో ఉండాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ సెషన్ విద్యార్థినుల్లో మానసిక భరోసా, ధైర్యం, భావోద్వేగ సమతుల్యత పునరుద్ధరించటంలో ఎంతో ఉపయోగపడిందని విద్యార్థినులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సంక్లిష్ట సమయంలో విద్యార్థినులలో మానసిక స్థైర్యం, ఆత్మ విశ్వాసం నింపి నందుకు వార్డెన్ జి కృష్ణవేణి, సిబ్బంది సైకలజిస్ట్ గోటెటి హిమబిందుకి కృతజ్ఞతలు తెలిపారు.

మండల బడ్జెట్ కు ఆమోదం

విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరం మండల పరిషత్తులో2024-25సంవత్సరానికి సంబంధించి ఆదాయ వయాలను, స్థానిక ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆమోదించారు. ఇది బడ్జెట్ సమావేశం కాబట్టి ఇతర అంశాలు ఏవి సమావేశంలో చర్చించలేదు. ఈ సమావేశంలో ఎంపీడీవో బి. కళ్యాణి, జడ్పిటిసి గార తవుడు, వైస్ ఎంపీపీ గెద్ద దమయంతి, తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ పిఎస్సిఎస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం లో కూనాయవలస గ్రామ పంచాయతీలో టి డి పి నాయకులు ఆదివారం తెర్లాం మాజీ పిఎస్సిఎస్ అధ్యక్షులు స్వర్గీయులైన సందర్భంగా వారి ఇంటికి సుజయ్ కృష్ణ రంగారావు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన పరామర్శకు వచ్చిన సందర్భంగాకొండ భూమిలు గురించి ఆర్. వి. సుజయ్ కృష్ణ రంగరావు అటవీ శాఖ చైర్మన్ కు పోడి కొండ భూములపై శాశ్వత భూహక్కుల కల్పన కొరకు వ వినతిపత్రం అందజేశారు.కూనాయవలస గ్రామ పంచాయతీలో నివసిస్తున్న ఎస్సి, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన కుటుంబాలు సుమారుగా 20 సంవత్సరాలుగా పోడి కొండ భూములపై మామిడి, జీడి వంటివి సాగుచేయడం ద్వారా మా జీవనాధారాన్ని ఈ పొడి భూములు మాకు మరియు మా కుటుంబాలకు జీవనాధారమైన వనరు అని వాటిపై శాశ్వత భూహక్కులు కల్పించాలని దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమం లో కునాయవలస టీడీపీ నాయకులు పాలుగొన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర -తెర్లాం : తెర్లాం శాఖ గ్రంధాలయం లో ఆదివారం చదవడం మాకిష్టం సందర్భంగా విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని స్తానిక గ్రంధాలయ అధికారి సి. హెచ్ కృష్ణ మూర్తి తెలిపారు. ఈ సందర్బంగా అల్లూరి సీతారామరాజు, డా"జాకీర్ హుస్సేన్, అల్లా ఉద్దీన్ అద్భుత దీంపం మరియు నీతి కథలు, మరియు పద్యములు, గద్యములు చెప్పడం చదవడం జరిగింది. చిల్డ్రన్స్ క్లబ్ లో భాగంగా విధుర్థులచే వార్త పత్రికలు, దిన పత్రికలు చదివించడం జరిగింది. ఈ కార్యమానికి పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద, మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్యం మెరుగుకు సీఎంఆర్ఎఫ్ దోహదపడుతుంది

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర -లక్కవరపుకోట: బిపేద ,మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్యం మెరుగు కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి దోహదపడుతుందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తన పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 20 మంది అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎక్కులను పంపిణీ చేసిన సందతరేగా ఆమె మాట్లాడుతూ 20 మంది లబ్దిదారులకు గానురూ 18 లక్షల 67 వేల 605 రూ.లను చెక్కుల రూపంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు రావడం జరిగిందని కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అనారోగ్య కారణాలతో బాధపడుతున్నటువంటి వారికి నేటి వరకు రెండు కోట్ల 60 లక్షలు రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పంపిణీ కేసీ ఆదుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కర్యదర్శి కే బి ఏ రాంప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

హిందీ మంచ్ జిల్లా అధ్యక్షులుగా ఏలూరు శ్రీనివాసరావు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: హిందీ భాషాభిమానుల వేదిక హిందీ మంచ్ సంస్థ జిల్లా అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాసరావు (హిందీ పండిట్, జిల్లా పరిషత్ హై స్కూల్ , గుజ్జంగివలస) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హిందీ మంచ్ సంస్థ జిల్లాశాఖ ఎన్నికలు ఆదివారం స్థానిక ఫూల్ బాగ్ లోని సరస్వతి శిశు మందిర్ లో జరిగాయి జనరల్ సెక్రెటరీగా నందివాడ చిన్నాదేవి (హిందీ పండిట్, జిల్లా పరిషత్ హై స్కూల్, ఫూల్ బాగ్ కాలనీ), గౌరవాధ్యక్షురాలుగా పి. ఉమాబాల, సహాధ్యక్షురాలుగా భోగరాజు సూర్యలక్ష్మి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంచ్ ఉత్తరాంధ్ర కార్యదర్శి కోనే శ్రీధర్ ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరించారు. సంగఠనా కార్యదర్శులుగా కే. రోజా, కే. శారదా పద్మావతి, ఉపాధ్యక్షులుగా ఆశాపు చంద్రారావు, విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా సాలూరి సంతోషి, వై. సూర్యకుమారి, శ్రీదేవి లు ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారుగా కుసుమంచి సుబ్బారావు, గౌరవ సలహాదారుగా ధవళ సర్వేశ్వరరావులు ఎన్నికయ్యారు. సలహా మండలి సభ్యులుగా భానురాజా, టి. రామారావు, ఈపు విజయకుమార్, కే. కోమలాంబ, జి. పైడితల్లి, శ్యామ్ లతో పాటు మరో 8 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికైనట్టు కొనే శ్రీధర్ ఒక ప్రకటనలో తెలుపుతున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, ఎన్. చిన్నాదేవి ఈ సందతరేగా మాట్లాడుతూ, జిల్లాలో హిందీ భాషాభివ ృద్ధికి మున్ముందు పలు కార్యక్రమములు చేపడతామని తెలిపారు. హిందీ భాషాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని పేర్కొన్నారు.

హిందూ సమాజ ఐక్యత కోసం ఆరాటం రాజాం లో హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర -రాజాం: హిందూ సమాజాన్ని ఐక్యం చేసి, సామాజిక సమరస్యాన్ని పెంపొందించడం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రధాన ధ్యేయమని ఏపీ సాధుపరిషత్ అధ్యక్షులు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతీ పేర్కొన్నారు.ఆయన ఆదివారం రాజాం పట్టణంలో శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. సమాజంలోని ప్రతి వర్గానికీ ఐక్యత ఎంతో అవసరమని, అందరి భాగస్వామ్యంతోనే హిందూధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు.స్వామీజీ మాట్లాడుతూ ౦గ "సమాజాన్ని బలంగా నిలబెట్టేదే ఐక్యత. పరస్పర సహకారం, సామరస్యం, సాంస్క ృతిక విలువల పరిరక్షణ కోసం ప్రతి హిందువూ ముందుకు రావాలి,"అని పిలుపునిచ్చారు.అలాగే పంచ పరివర్తనకు సంబంధించిన ముఖ్య అంశాలపై సమాజంలో అవగాహన పెంచేందుకు ఈ సమ్మేళనాలు అన్ని పట్టణాలు, గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందతరేగా హిందూ సాంప్రదాయాలు, పండుగలు, సంస్క ృతి మహత్తును యువతకు చేరవేయడానికి ప్రత్యేకంగా చర్చలు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస ఆనంద స్వామీజీ, టీటీవి రమణమూర్తి, గర్లంకి శ్రీనివాసరావు మాస్టారు, స్వప్న హైందవి, కోటగిరి నారాయణరావు, వాకచర్ల రాజా సంఘ్ ప్రతినిధులు,స్థానిక స్వఛరేద సేవకులు, హిందూ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

రైస్ మిల్స్ సర్ప్రైస్ విజిట్ చేసిన తహసీల్దార్

విశాలాంధ్ర -తెర్లాం: మండలం లో ఆదివారం హెచ్ డి టి , సి ఎస్ డి టి , ఎం ఆర్ ఐ, ఆర్ ఎస్ డి టూ లతో నాలుగు టీమ్స్ ఏర్పాటు చేసి రైస్ మిల్స్ ని సర్ప్రైస్ విజిట్ చేయడం అయినది. తహసీల్దార్ హేమంత్ కుమార్ మిల్స్ని విజిట్ చేయడం అయినది. తహసీల్దార్ మరియు టీం ఇంచార్జి లు అక్కడ ఉన్న రైతులు తో మాట్లాడడం జరిగింది అని అదే విధం గా ఇప్పటివరకు ధాన్యం మిల్లులకు పంపిన రైతులు కొంతమంది తో మాట్లాడడం జరిగింది అని తహసీల్దార్ తెలిపారు.ఎక్కడైనా మిల్లర్ నుంచి ఇబ్బంది కలిగిన లేక అధికం గా ధాన్యం వసూలు చేసిన తహసీల్దార్ కానీ లేదా సి ఎస్ డి టి కి గాని పిర్యాదు చేయవలసిందిగా తెలియచేయడం అయినది తహసీల్దార్ హేమంత్ కుమార్ విలేకర్ల తో తెలిపారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి జిల్లా జనరల్ కార్యదర్శి

విశాలాంధ్ర -బొబ్బిలి : మండలం పారాది గ్రామం వైయస్సార్సీపి పార్టీ సీనియర్ నాయకులు సారిక పైడ్రాజు తల్లి సారికి లక్ష్మి మ ృతి అనారోగ్యంతో చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జనరల్ సెక్రెటరీ శంబంగి వేణుగోపాల నాయుడు పారాది గ్రామంలో మ ృతిరాలి ఇంటి వద్దకు చేరుకొని మ ృతురాలు లక్ష్మి మ ృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మ ృతురాలి కుటుంబానికి అండగా ఉండాలని భరోసా ఇచ్చారు.వారితోపాటు పారాది గ్రామ సర్పంచ్ ఉత్తరావల్లి ధనుంజయ నాయుడు . ఎంపీటీసీ అల్లాడ ఈశ్వరరావు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఉత్తరావిల్లి అప్పలనాయుడు (వార్డెన్) వైఎస్ఆర్సిపి పార్టీ రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ అల్లాడ ప్రసాద్ తదితరులు ఉన్నారు.